క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నర్రా లవేందర్‌రెడ్డి, అధ్యక్షుడు

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి గ్రామ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సంఘం సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్రా లవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బూరుగు రమేష్, ఉపాధ్యక్షులుగా మేడి రమేష్, భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా మునుగోటి స్వామి, సహాయ కార్యదర్శులుగా అమరవాది గోపాల్, పులిపెల్లి గోపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నర్రా జనార్దన్‌రెడ్డి, ఏదుళ్ళ అంజిరెడ్డి, దూదిగామ స్వామి, కొంపెల్లి అజయ్‌కుమార్, సాగర్ల సత్తయ్య, రావిరాల బుచ్చయ్య పాల్గొన్నారు.

సరుకులు అందజేత



సరుకులు అందజేస్తున్న నాయకులు

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 19వ వార్డుకు చెందిన గీత కార్మికుడు రాచకొండ లింగయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. లింగయ్య దశదిన ఖర్మ ఖర్చుల నిమిత్తం కొండ నాగయ్యగౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ కొండ శ్రీను, గీతసంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆదివారం రూ. 10 వేల విలువ గల సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కొండ యాదగిరి, చనగాని రవిగౌడ్, కొండ శ్రీను, రాచకొండ వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా పల్లపు వెంకన్న



నియామక పత్రం అందజేస్తున్న కోమటిరెడ్డి

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ తిప్పర్తి మండల అధ్యక్షుడిగా రాజుపేట గ్రామానికి చెందిన పల్లపు వెంకన్న నియామకమయ్యారు. ఆదివారం పల్లపు వెంకన్నకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

పోలీసుల కవాతు



చిట్యాల : గుండ్రాంపల్లిలో కేంద్ర బలగాలు

చిట్యాల : శాసనసభ ఎన్నికల సందర్భంగా గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాలతోపాటు చిట్యాల మున్సిపాలిటీలో ఆదివారం కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహేష్ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన జి.యడవల్లి, కురంపల్లి, రాంచంద్రాపురం, పానుగోడు గ్రామాల్లో ఆదివారం కనగల్ పోలీసులతోపాటు ఐటీబీపీ ఫోర్స్ సిబ్బంది కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అంతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కనగల్ మండల పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు కవాతు నిర్వహించామని తెలిపారు.

కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం



ప్రచార రథానికి పూజలు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : తాను కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి వెళ్లినా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరినా తన అంతిమ లక్ష్యం మాత్రం కేసీఆర్‌ను గద్దె దించడమేనని మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార రథానికి సైతం పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, ఎంపీటీసీలు బద్దం కొండల్‌రెడ్డి, మందుల శ్రీశైలం, సర్పంచ్‌లు కొలను శ్రీనివాస్‌రెడ్డి, గుడ్డేటి యాదయ్య, నాయకులు పబ్బు రాజుగౌడ్ పాల్గొన్నారు.

అయోమయంలో పత్తి రైతులు

- సకాలంలో వర్షాలు లేక దెబ్బతిన్న పత్తి చేలు
- తగ్గిన పత్తి దిగుబడి



మాధారంకలాన్‌లో వాడిపోయిన పత్తిచేను

శాలిగౌరారం : ఆరుగాలం కష్టపడే రైతన్నకు అన్నీ కష్టాలే. పంటల సాగు మొదలు దిగుబడి చేతికందే వరకు తిప్పలు తప్పడం లేదు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేసిన రైతులను ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు.. చీడపీడలు, తెగుళ్ల మరోవైపు నిండా ముంచుతున్నాయి.

44,000 ఎకరాల్లో పంటలు సాగు

వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం శాలిగౌరారం మండలంలో వానాకాలం సీజన్‌లో మొత్తం 44 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. అత్యధికంగా 23,200 ఎకరాల్లో పత్తి, 19,300 ఎకరాల్లో వరి, 1500 ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగుచేశారు. అందులో పత్తిపంట పూర్తిగా వర్షాధార పంట. గత సంవత్సరం అధిక వర్షాల వల్ల పత్తిచేలు దెబ్బతినడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం పత్తి చేలను దెబ్బతీసింది. ఇప్పటికే పత్తి తీసే సమయం వచ్చినప్పటికీ సరిపడా వర్షాలు లేక భూమిలో తేమశాతం పూర్తిగా పడిపోయి పత్తిచేలు వాడిపోయి కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి ఎర్రభూముల్లో అధికంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

భూమిలో తగ్గిన తేమశాతం

ఎర్ర నేలల్లో పత్తి సాగుచేసిన రైతులు పంట చేతికందే సమయంలో వాడిపోయి దెబ్బతింటుంటే తట్టుకోలేకపోతున్నారు. భూమిలో తేమ లేకపోవడంతో చేను ఎదుగుదల సమయంలో ఎరువులు పెట్టలేక, మందులు పిచికారీ చేయలేక అయోమయంలో పడిపోయారు. ఈ పరిస్థితుల్లో ఎదుగుదల లోపించడంతో సరిగ్గా పూత, కాయ దశకు వచ్చేసరికి పత్తి చేలు దెబ్బ తిన్నాయి.

కౌలు రైతుల పరిస్థితి అధ్వానం

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పత్తిచేలు దెబ్బతిని ఈసారి సగం దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనబడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే పత్తి నల్లరకం భూముల్లో ఎకరానికి గరిష్ఠంగా 18–20 క్వింటాళ్లు, ఎర్ర రకం భూముల్లో 15–18 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కానీ ప్రస్తుతం నల్ల భూముల్లో ఎకరానికి గరిష్ఠంగా 8 క్వింటాళ్లు, ఎర్ర భూముల్లో 6 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశాలు ఉండడంతో రైతులు తలలు పట్టుకున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కనీసం కౌలు కూడా చెల్లించే పరిస్థితి కనిపించడం లేదు.

పత్తి సాగుచేసి అప్పులపాలయ్యా



నాకున్న రెండెకరాల్లో పత్తి సాగు చేశా. భూమిలో తేమ లేకపోవడం వల్ల రెండెకరాల పత్తి చేను వాడిపోతోంది. పూత, కాత దశకు ముందు వర్షాలు లేకపోవడంతో ఎరువులు వేయలేకపోయాం. దీంతో చేను ఎదుగుదల నిలిచిపోయింది. రెండు ఎకరాల్లో కేవలం 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. ప్రతి సంవత్సరం 16 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ఈసారి పత్తిసాగు అప్పులపాలయ్యా.

– జవాజి నాగరాజు, రైతు, ఆకారం

సగం దిగుబడి రావడం లేదు



నాకున్న ఐదెకరాల భూమితోపాటూ గ్రామానికి చెందిన రైతువద్ద ఆరెకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగుచేశా. ఈసారి వర్షాలు సకాలంలో పడకపోవడంతో పంట దెబ్బతిన్నది. దీంతో సగం దిగుబడి కూడా రావడంలేదు. వచ్చిన దిగుబడులు పెట్టుబడులకు కూడా సరిపోయే పరిస్థితి కనబడడం లేదు. కౌలు మీదపడే పరిస్థితి ఏర్పడింది.

– దాసరి నతానియేల్, రైతు, చిత్తలూరు

మాంసం మార్కెట్‌ను తొలగించి పార్కు చేస్తా



కనగల్ : కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రేఖల భద్రాద్రి

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలా నల్లగొండలోని రామకోటి ఆలయం వద్ద గల బీట్ మార్కెట్‌లో మాంసం మార్కెట్ ఏర్పాటు చేయడం దారుణమని, తాను ఎమ్మెల్యేగా గెలవగానే ఆ మార్కెట్‌ను తొలగింపజేసి పార్కుగా అభివృద్ధి చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన నల్లగొండలోని శివాజినగర్‌తో పాటు పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజక వర్గంలో తాను ప్రతి కాలనీలో సీసీ రోడ్లను వేయించడంతో పాటు రూ.వందల కోట్ల విలువ చేసే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరోడ్డు వేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 32ఏళ్లుగా ఇక్కడ కిరాయి ఉంట్లోనే ఉంటున్నానని.. ఏనాడూ ఎవరి వద్దైనా చేయి చాసినట్లు నిరూపిస్తే ఆత్మ బలిదానానికి సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతినెలా 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు, వృద్ధులకు పింఛన్లు అందిస్తామన్నారు. ఈ ప్రచారంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సురెడ్డి సరస్వతి, వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మద్, సమి, సాయి, సందీప్, బుర్రి రజిత, ఖయ్యూంబేగ్, ప్రదీప్‌నాయక్, చిన్నాల జానయ్య, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, దుబ్బ అశోక్, ఇంతియాజ్ హుస్సేన్, అఫ్జల్‌ఖాన్, కత్తుల కోటి, గాలి నాగరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నల్ల గొండ పట్టణంలోని 5వ వార్డుకు చెందిన కంచర్ల ఆనంద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు 80 మంది, 13వ వార్డుకు చెందిన 100 కుటుంబాలవారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, 18వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రేఖల భద్రాద్రి

నల్లగొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేఖల భద్రాద్రి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, రిటైర్డు ఎస్‌ఐ డేవిడ్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

ఉద్యమ నినాదాలను తుంగలో తొక్కిన బీఆర్‌ఎస్

రామగిరి(నల్లగొండ): తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలం మర్రిగూడంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సర్వారం సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలవారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూకురి రమేష్, ముత్తినేని శ్యాంసుందర్, బద్దం సుధీర్ పాల్గొన్నారు.

నల్లగొండ మండలం నుంచి..

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి, నర్సింగ్ బట్ల, చెన్నుగూడెం, ముషంపల్లి గ్రామాల నుంచి 300 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీటీసీ జకీరా తాజుద్దీన్, మర్రి ఏడుకొండల్ యాదవ్, దుబ్బాక ప్రవీణ్, జాని, సైదులు, మహేష్, నర్సింహ, సత్యనారాయణ, శంకర్, లింగస్వామి, చరణ్, నవీన్ పాల్గొన్నారు.

కనగల్ : కనగల్ మండల పరిధిలోని దోరేపల్లి, పర్వతగిరి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కనగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భిక్షం యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కిన్నెర శీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, పోలే విజయ్ కుమార్, బైరగోని శేఖర్‌గౌడ్, ఏమిరెడ్డి రవీందర్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, బొమ్మగాని వెంకన్న తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

నల్లగొండ రూరల్ : ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్తకు అండగా ఉంటామని బీఆర్‌ఎస్ నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని దండెంపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వెంకన్న ఇటీవల విద్యుదాఘాతానికి గురి కావడంతో చేతిని కొంతమేర తొలగించారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం కంచర్ల కృష్ణారెడ్డి పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. రెండు నెలల తర్వాత మరో రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీర పంకజ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, సర్పంచ్ చింత పుష్ప సైదులు, బకరం వెంకన్న, నాగయ్య, బొడ్డుపల్లి శ్రవణ్, గుండెబోయిన జంగయ్య యాదవ్, బాషపాక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం



అనసూయ

మునుగోడు : ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన శనివారం మునుగోడులో చోటుచేసుకుంది. వివరాలు.. మునుగోడు మండల కేంద్రానికి చెందిన రుద్ర అనసూయ అనే వృద్ధురాలి భర్త ఏడాది క్రితం మరణించాడు. ఆమె కుమారుడు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. దీంతో ఆమె ఒంటరిగా ఉంటోంది. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అనసూయ తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు చుట్టు పక్కల గ్రామాలతోపాటు తమ బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. ఎవరికైనా కనిపిస్తే 9542697690 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆమె బంధువులు కోరారు.

మద్యం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం

కనగల్ : మండల పరిధిలోని అమ్మగూడెం, లచ్చుగూడెం, ఎం.గౌరారం గ్రామాల్లో ఆదివారం బెల్ట్ షాపులను ఎస్‌ఐ అంతిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు టీడీపీ సమావేశం

నకిరేకల్ : టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నకిరేకల్‌లో తాటికల్ రోడ్డులో గల గౌడ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య తెలిపారు. ఈ సమావేశానికి అన్నిస్థాయిల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి



నకిరేకల్ : కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చెరుకు సుధాకర్



నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి

- జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మనబోలును మండలంగా ఏర్పాటు చేయాలని ప్రజలు ఎంతోకాలంగా పోరాటం చేస్తే బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మనబోలును మండలంగా ఏర్పాటు చేసిందన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నార్కట్‌పల్లి, నకిరేకల్, రామన్నపేట మండల కేంద్రాల్లో రోడ్డు విస్తరణ పనులు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ బద్దం వరలక్ష్మి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ జాన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కొమ్ము యాదగిరి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చిట్యాల : మున్సిపాలిటీలోని నాలుగో వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆ వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో రావుల సుధాకర్‌రెడ్డి, ఎస్‌కె.షరీఫ్, ఎస్‌కె.ఇస్మాయిల్, ఎండీ.అబ్దుల్, కర్రె శంకర్, బర్మ శ్రీను, లవత్ కృష్ణ, బాణావత్ సురేష్, కాంతి జనార్దన్, గడ్డం శ్రీనులతో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

నకిరేకల్ : తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని నకిరేకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల, మండలాపురం గ్రామాల్లో ఆదివారం రాత్రి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్‌లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, నాయకులు సిలివేరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

- నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం



చిట్యాల : వనిపాకలలో గ్రామస్తులకు అభివాదం చేస్తున్న వేముల వీరేశం

చిట్యాల : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తనను గెలిపిస్తే నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతకుముందు గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు ఏళ్ల వెంకట్‌రెడ్డి, కట్టంగూరి మల్లేష్‌గౌడ్, కంబాలపల్లి కొమురయ్య, బట్టు అయిలేష్, ఆవుల యాదయ్య, కోన్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, నమ్ముల విజయ్, దోర్నాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలో ప్రచారం

కేతేపల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందుతారని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు వీరేశం సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తనను గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచ్ కోట వెంకటేశ్వరావు, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట పూర్ణచందరావు, ఎడ్ల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు చెప్పే దగాకోరు మాటలు నమ్మవద్దని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 17,16, 15 వార్డుల్లో బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కావాలంటే నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాలుగుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి మెడికల్ కాలేజీ, ఐటీ హబ్, బత్తాయి మార్కెట్ తెస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే మెడికల్ కాలేజీ, ఐటీ హబ్, రెండు ఫ్లైఓవర్లు, పట్టణం సుందరీకరణ, రోడ్ల విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మోదుగు రాజవర్ధన్‌రెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, దాసరి రమేష్, దొడ్డి రమేష్, యుగంధర్‌రెడ్డి, ఇస్రం రవి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కట్ట హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి రమాదేవి ఇంటింటి ప్రచారం

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి ఆదివారం పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకురాలు మాలె శరణ్యారెడ్డి, కంచర్ల విజయ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి

రామగిరి(నల్లగొండ): రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు యూత్ నాయకులు కృషి చేయాలని కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలం చిన్నాయిగూడెంలో బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దాసరి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన మండల యూత్ కమిటీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల యూత్ కార్యదర్శి మామిడి శ్రీను, ఉపాధ్యక్షుడు అనుములపూరి నవీన్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, జీడిపల్లి వెంకట్‌రెడ్డి, లోడంగి గోవర్ధన్, వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లల విడుదల

శాలిగౌరారం : మండల కేంద్రంలోని శాలిగౌరారం ప్రాజెక్టులో ఆదివారం 8 లక్షల చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు విడిచిపెట్టారు. కార్యక్రమంలో శాలిగౌరారం ప్రాజెక్టు మత్స్య సంఘం అధ్యక్షుడు గందసిరి వెంకన్న, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కందర కణిత వ్యాధి బాధితులకు ఆదివారం బిక్కుమండ్ల సుధీర్, అత్తిలి వినయ్‌కుమార్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బాధితులకు అండగ ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీబీటీటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, సభ్యులు శివ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మర్రిగూడ : మండల పరిధిలోని శివన్నగూడ హైస్కూల్‌లో 1993–94 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యను బోధించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులుశాస్త్రి, మదన్‌రెడ్డి, సోమారెడ్డి, సుల్తానాబేగం, లాల్, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబితయాదగిరిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాలం నర్సింహ, ఎంపీటీసీ బంతిలాల్, నెర్లకంటి శ్రీనివాస్, మాకం చంద్రశేఖర్, బీమనపల్లి వెంకటేశ్వర్లు, వంగాల శ్రీను, సురేందర్‌రెడ్డి, వెంకటయ్య, సంజీవ, యాదయ్య, నర్సింహ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలి'

చండూరు : బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని సీపీఎం జిల్లా నాయకుడు బండ శ్రీశైలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు తప్ప, అర్హులైన నిరుపేదలకు అందలేదని అన్నారు. కంచర్ల రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు ఎమ్మెల్యే ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని పానుగోడు గ్రామానికి చెందిన చాడ నాగేష్–పూజల మూడేళ్ల కుమార్తె కీర్తి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం రూ.30 వేల నగదును బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు జోగు దయాకర్ ద్వారా చిన్నారి తల్లిదండ్రులకు అందించారు. అదేవిధంగా జోగు దయాకర్ ఐదు వేల రూపాయలు అందించారు. కొంక గిరి, చాడ వెంకటేశం, బండమీది సైదులు, కట్ట విజయ్, మల్లేపల్లి సాయినాథ్ పాల్గొన్నారు.